## క్రైస్తవ సంక్షేమము పట్ల ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలి





జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

ఆదివారం 20 అక్టోబర్ 2024

# భరించలేని కంపు కొడుతోంది

ఒక్క క్షణం కూడా అక్కడ రోడ్డుపై నడవలేని పరిస్థితి

రోడ్ పక్కనే పెంట వ్యర్థం

తొలగించాలని డిమాండ్ చేస్తున్న గ్రామస్తులు



పాలేరు అక్టోబర్ 19 ప్రజా జ్యోతి

ఆ పెంట కంపుని భరించలేము ఒక్క క్షణం అక్కడ నిలబడగలిగితే ఒట్టు. ఇక రోడ్డుపై వెళ్ళే ఆ గ్రామస్తులకు పెంట వ్యర్థం నుండి వచ్చే వాసనలు ముక్కులు మూసిన తట్టుకోలేని దుర్గంధం వెదజల్లుతుంది. కూసుమంచి మండలం రావిచెట్టుతండ గ్రామానికి వెళ్ళే దారి పక్కన విద్యుత్ సబ్ స్టేషన్ వెనకాల రోడ్ పక్కనే పెంట వ్యర్థం కుప్పలు పోశారు. ఆ పెంట కుప్పల నుండి వచ్చే దుర్గంధంతో గ్రామస్తులు ,ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఎక్కడ నుండి పెంట తెచ్చి రోడ్ పక్కన పోసారో కానీ ఆ పెంట పక్కన నుండి కనీసం నడవలేని విధంగా దుర్గంధం వెదజల్లుతుంది. అసలుకే వర్షాలు కురుస్తున్నాయి. ఈ పెంట వలన గ్రామస్తులు అనారోగ్యం పాలు అయ్యే ప్రమాదం ఉంది. వెంటనే అధికారులు స్పందించి అక్కడ ఉన్న పెంటను వెంటనే తొలగించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# గీత కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం




### అరకోటిపైగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ.

### నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేస్తాం..ఎంపీ,ఎంఎల్ఏ.

సత్తుపల్లి అక్టోబర్19 ప్రజా జ్యోతి.

సత్తుపల్లి నియోజకవర్గం లో 216 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లబ్ధిదారులకు శనివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు.నియోజకవర్గం లోని సత్తుపల్లి పట్టణం 19, చెక్కులు, సత్తుపల్లి మండలం 19 చెక్కులు, వేంసూరు మండలం 23 చెక్కులు, తల్లాడ మండలం 70 చెక్కులు, పెనుబల్లి మండలం 21 చెక్కులు మరియు కల్లూరు మండలం 52 చెక్కులు గ్రామాల వారీగా మొత్తం 216 చెక్కులు గాను 61,26,000 రూపాయలు విలువ గల చెక్కులు - మిగతా3లో

# విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం





శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం: అడవిమల్లేల

**పెనుబల్లి, అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం పరిధిలోని అడవిమల్లెల గ్రామంలో శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అడవిమల్లేల వారి ఆధ్వర్యంలో ఖమ్మం మమత జనరల్ మరియు సూపర్ స్పెషాలిటీ మెడికల్ కాలేజీ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండలం సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు మందడపు అశోక్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం సుమారు వంద మంది కంటి సమస్యలతో బాధపడేవారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి సీనియర్ డాక్టర్లు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్



అవసరమైన 26 మందిని ఖమ్మం మమత ఆసుపత్రికి వెళ్లాల్సిందిగా కోరారు. అక్కడ ఉచితంగా ఆపరేషన్లు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయబడునని మందడపు అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఖమ్మం మమత మెడికల్ వైద్య సిబ్బందికి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అడవిమల్లేల వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్రైస్తవ సంక్షేమము పట్ల ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలి.





అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ(ఎఐసిసి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు: రెవరెండ్ పి ఎనోష్ కుమార్

పెనుబల్లి మండల అధ్యక్షులు: దేవదానం

పెనుబల్లి మండల కార్యదర్శి: నాగేశ్వరరావు

పెనుబల్లి అక్టోబర్ 19(ప్రజాజ్యోతి): క్రైస్తవ అవసరతలను ప్రభుత్వం గుర్తించి క్రైస్తవ సమాజాన్ని ఆదుకోవాలని అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి ఎనోష్ కుమార్ అన్నారు. పెనుబల్లి మండల పరిధిలో కొండ్రుపాడు గ్రామంలో శనివారం మిస్పా ప్రార్థన మందిరం నందు పాస్టర్ మేషక్ అధ్యక్షతన సేవకుల సహవాస కూడిక జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ ప్రజల సంక్షేమం కోసం క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషం అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూడాలని కోరారు. ప్రభుత్వం వెంటనే మండలాలలో స్మశాన వాటికలు ఏర్పాటు, కమ్యూనిటీ హాల్స్, పాస్టర్లకు గౌరవ వేతనం, మందిర నిర్మాణం కొరకు సహాయము చేయాలని కోరారు. క్రైస్తవ సంక్షేమము పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలని ప్రభుత్వమును కోరారు. క్రైస్తవ సమాజం పట్ల ఏఐసీసీ రాష్ట్ర నాయకత్వం నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు.

మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక... మండల అధ్యక్షులుగా బ్రదర్ కోట దేవదానం, ఉపాధ్యక్షులు తాళ్ళ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చాట్ల నాగేశ్వరావు, సహాయ కార్యదర్శి మోటం జాన్ పాల్, కోశాధికారి పద్దం ఐజాక్, గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మేషక్, దాసరి నతానియేలు కార్యవర్గ సభ్యులు దేగల జయరాజ్, దుంపల దానియల్ పాల్, గౌరవ సలహాదారులు ఎం రాబర్ట్ విల్సన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో మీడియా సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి దేవిడ్ రాజు, బ్రదర్ తెల్లూరి సంజీవరావు, పి డి దాసు, నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కెనడి రాజు, జాన్ పరం జ్యోతి, సుందర రాజు, జీవన్ కుమార్, పలువురు సేవకులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ కార్యదర్శులు సమయపాలన పాటించాలి.

ఎంపీఓ, ఎం. రవీంద్ర ప్రసాద్.

కారేపల్లి, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి:సింగరేణి మండలంలోని 41 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్యదర్శులు అందరూ సమయపాలన పాటించాలని ఎంపీఓ ఎం. రవీంద్ర ప్రసాద్ అన్నారు. శనివారం ఎంపీఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కొందరు కార్యదర్శులు సమయపాలన పాటించడం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. కార్యదర్శులు కచ్చితంగా గ్రామ పంచాయితీల ఉంటూ



ఒక అభివృద్ధికి పాటుపడుతూ సమయం పాలన పాటించాలని, సమయపాలన పాటించకపోయినా, విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా ఆ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎంపి వో హెచ్చరించారు.

# బాధితునికి గౌసుద్దీన్ సాయం.



కారేపల్లి, అక్టోబర్ 18, ప్రజా జ్యోతి:సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లోని యాదవ బజార్ కు చెందిన రాథోడ్ కుమార్ కొంత కాలంగా కిడ్నీ ,మోకాళ్ల నొప్పుల వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు.అతను నిరుపేద కావడంతో, వైద్యం చేయించుకోవడానికి ఇబ్బంది పడుతున్నాడనే విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ శనివారం కుమార్ ఇంటికి వెళ్లి, పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం కుమార్ కు రూ 5000 వెలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ సింగరేణి గ్రామపంచాయతీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ ముందుకు వచ్చి, బాధిత కుటుంబాలకు ఆపన్నహస్తం అందిస్తున్నారనీ, తన వైద్య ఖర్చులకు నగదు సాయం అందించిన గౌసుద్దీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిక రమేష్ ,ఖలీల్ ఖాన్, సద్దాం హుస్సేన్, షేక్ ఫిరోజ్, పాలిక కోటయ్య, లాలయ్య, సత్యం, రోజో ,పాల్గొన్నారు.

# ఈనెల.26న కూసుమంచిలో జరగబోయే మాదిగ జేఏసీ.సమ్మేళనంవిజయవతం చేద్దాం



మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొదారి ధీరన్

పాలేరు అక్టోబర్ 19 ప్రజా జ్యోతి : ఖమ్మం జిల్లా కూసుమంచి ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించి మాదిగల 12% రిజర్వేషన్ ఇవ్వాలని, జిల్లాను యూనిట్ గా తీసుకొని వర్గీకరణ చేపట్టాలని మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ స్థాయి సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్టు మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొదారి ధీరన్ తెలిపారు. శనివారం కూసుమంచి లో జరిగిన మాదిగ జేఏసీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మట్టె గురుమూర్తి తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ధీరన్ మాట్లాడుతూ పిడమర్తి రవి నాయకత్వంలో 12%రిజర్వేషన్ సాధనే లక్ష్యం గా ఉద్యమిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జి మట్టె గురుమూర్తి మాట్లాడుతూ, ప్రభుత్వం జిల్లా ను యూనిట్ గా తీసుకొని వర్గీకరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ అందరికీ ఆమోదయిగ్యం అన్నారు. ఇందుకు మాదిగ యువత ఉద్యమం లో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు మట్టె గురుమూర్తి తో పాటు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాట్ల సత్యనారాయణ, శ్రీ ఆది జాంబవ ఆర్గనైజేషన్ జిల్లా విజయ్ కుమార్, మట్టె లింగయ్య జిల్లా ఉపేందర్, బొబ్బిలి చింటూ, రవి, కనుకు మాల్సూరు, జిల్లా మధు, దారమళ్ళ నాగరాజు, బండ్ల నగేష్, గోపి గురవయ్య, కొండ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఆర్ అండ్ బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి




### అటానమస్ విధివిధానాలపై ఎఫ్.డి.పి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఇటీవల కాలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలు స్వయం ప్రతిపత్తి కళాశాలలు గా మారుతున్న సందర్భంలో శనివారం ఎస్ ఆర్ అండ్ బి.జి.ఎన్ ఆర్ కళాశాల ఐ.క్యూ.ఏ,సి-కామర్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లాఅధ్యక్షతన గవర్నెన్స్ ఆఫ్ అటానమి ఒకరోజు రాష్ట్రస్థాయి ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా లో గల సత్తుపల్లి, పాల్వంచ, భద్రాచలం, ఖమ్మం కవితా మెమోరియల్, మహబూబాబాద్ మణుగూరు,తదితర. కళాశాలలు స్వయం ప్రతిపత్తి పొందాయి.ఈ నేపథ్యంలో ఆయా కళాశాలలకు చెందిన అధ్యాపకులకు,ఈ సదస్సులో ప్రిన్సిపాల్ జాకిరుల్లా కీలకోపన్యాసం చేశారు.సిలబస్ కూర్పు, సెమిస్టర్ విధివిధానాలు, పరీక్షల నిర్వహణ, వెల్లడి, గవర్నింగ్ బాడి తీరుతెన్నులు, సర్టిఫికెట్ కోర్సులు,తదితర అంశాల గురించి అవగాహన ను కల్పించారు. యూ.జి.సి గైడ్ లైన్స్ అనుసరించి ప్రతి కళాశాల నిర్ణయాలను అమలు చేయాలని కోరారు.అనంతరం ఆర్ట్స్ కామర్స్ విభాగ వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.ఎల్.ఎన్ శాస్త్రి వివిధ అటానమస్ అంశాలపై మాట్లాడారు.కార్యక్రమంలో ఐ.క్యూ,ఏ,సి కోఆర్డినేటర్ డా.రమాసత్యవతి, కామర్స్ విభాగాధిపతి డా.పి.సర్వశ్వరరావు, సైన్స్ విభాగ వైస్ ప్రిన్సిపాల్ డా.బానోత్ రెడ్డి, సీనియర్ అధ్యాపకులు డా.సీతారాం, వివిధ కళాశాలల అధ్యాపకుల పాల్గొన్నారు.

## కోట మైసమ్మ తల్లిని దర్శించుకున్న దేవ, ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ దంపతులు.



కారేపల్లి, అక్టోబర్ 18, ప్రజా జ్యోతి: సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి లో కొలువై ఉన్న శ్రీ కోట మైసమ్మ అమ్మవారిని దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్. సునీత అమర్ నాథ్ దంపతులు దర్శించుకున్నారు.వారి కుమారుడు వేదాంశ్ (ఆదివారం) పుట్టినరోజు సందర్భంగా వీరు శనివారం అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకున్నామని తెలిపారు. వారితో దేవాలయ అర్చకులు కొత్తలంక కైలాస్ శర్మ, సాయిరాం శర్మ లు ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేయించారు. జూనియర్ అసిస్టెంట్ పగడాల మోహనకృష్ణ, లలిత్ సాయి, వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కారేపల్లి శ్రీ వేంకటేశ్వర (సంత) దేవాలయ జూనియర్ అసిస్టెంట్ మూడ్ మోహన్ పాల్గొన్నారు.

# నంబర్ ప్లేట్ ,రిజిస్ట్రేషన్ లేకుండా తిరుగుతున్న 55 ద్విచక్ర వాహనాలను పట్టుకున్న ట్రాఫిక్ పోలీసులు ..ట్రాఫిక్ ఏసీపీ





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : వాహనాలకు రిజిస్ట్రేషన్, నెంబర్ ప్లేట్ ఖచ్చితంగా వుండాలని, లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. శనివారం ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో నగరంలో నెంబర్ ప్లేట్ , రిజిస్ట్రేషన్ లేకుండా తిరుగుతూ పట్టుబడిన 55 ద్విచక్ర వాహనదారులతో ఏసీపీ మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇటీవల కాలంలో చైన్ స్నాచింగ్, దొంగతనాలు చేసే నిందుతులు పోలీసుల నుండి సీసీ కెమెరాల నుండి తప్పించుకునేందుకు ద్విచక్ర వాహనాల నెంబరు ప్లేట్ లను తొలగిస్తున్నారని అన్నారు. అదేవిధంగా చోరి చేసిన వాహనాలతోనే ఎక్కువ నేరాలు చేస్తున్నారని పెర్కొన్నారు. దొంగిలించిన వాహనాలు నకిలీ పత్రాలు సృష్టించి తక్కువ ధరలకు విక్రయిస్తారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఎవరైనా వ్యక్తులు వాహనాలు కొనుగోలు, అమ్మకాలు చేసినట్లతే ఖచ్చితంగా రిజిస్ట్రేషన్ మార్పు చేసుకోవాలని లేదంటే ఎదైనా నేరాలలో మీ వాహనాలు వున్నట్లు గుర్తిస్తే సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి జరిమానాలు తప్పించుకునేందుకు నెంబర్ ప్లేట్ ను వంచినా, ముగుసు వేసినా, పూర్తిగా లేకుండా చేసిన వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు ఆవుతాయని అన్నారు. ప్రస్తుతం నంబర్ లేకుండా పట్టుబడిన వాహన పత్రాలు, చాయిస్ నెంబర్లు తనిఖీ చేస్తూ.. చోరికి గురైన వాహనాలు ఏమైనా వున్నాయో లేదో ట్రాఫిక్ పోలీసులు పరిశీలిస్తునట్లు తెలిపారు.అదేవిధంగా మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ పై మరింత దృష్టి పెట్టమని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినా ఎంవీ యాక్ట్ కింద కేసులను నమోదు చేస్తామని, ఈ సెక్షన్ల కింద నేరం రుజువైతే జైలు శిక్ష, లేదా జరిమానా ఉంటుందన్నారు. ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు, ఆర్ ఐ సాంబశివరావు ఎస్సై రవి, సాగర్, రాము పాల్గొన్నారు.

## ఏఈఓ లకు దాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశం





### కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు. సరిత

పాలేరు అక్టోబర్ 19 ప్రజా జ్యోతి : కూసుమంచి రైతు వేదికలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత , డివిజన్లోని నాలుగు మండలాల్లో వ్యవసాయ అధికారులకు వ్యవసాయ విస్తరణ అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో వరి కోతలు మొదలవుతున్నందున వ్యవసాయ విస్తరణ అధికారులందరూ ధాన్యం కొనుగోలులో పాటించవలసిన నియమాలను సూచించారు. అదేవిధంగా పంట నమోదు, రైతు బీమా, ఆయిల్ పామ్ సాగు మొదలగు అంశాలపై వ్యవసాయ విస్తరణ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఏవోలు , 29 క్లస్టర్ లో ఏ ఈ ఓలు టెక్నికల్ ఏవో పాల్గొన్నారు.

## బాధితులకు టార్పలిన్ పట్టాలు పంపిణీ చేసిన ఎంఎల్ఏ...మట్టా.




సత్తుపల్లి అక్టోబర్19 ప్రజా జ్యోతి. : మండలం పరిధిలోని కిష్టారం గ్రామంలో,సింగరేణి బ్లాస్టింగ్ తో ఇబ్బంది పడి, ఇల్లు పూర్తిగా ధ్వంసం అయి వర్షాల ప్రభావానికి ఇంటిలో వుండే పరిస్థితి లేకపోవడంతో,గ్రామానికి చెందిన బాధితులు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దృష్టికి తీసుకురాగా,సింగరేణి సి ఎస్ ఆర్ నిధులతో తాత్కాలిక మరమ్మత్తుగా 12 మందికి టార్పాలిన్ పట్టాలు స్థానిక క్యాంప్ కార్యాలయంలో శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది కేవలం తాత్కాలిక మరమత్తు మాత్రమే అని,త్వరలో ఇంకా 200 మందికి ఈ పట్టాలు పంపిణీ చేస్తామని, తర్వాత ఇచ్చిన హామీ ప్రకారం వారికి నివాసం ఏర్పాటు చేస్తాము అన్నారు. సింగరేణి ఏర్పాటుకు కిష్టారం గ్రామస్తులు చాలా కృషి చేసి,అన్నీ త్యాగం చేశారని వారి కోసం,వారి అభివృద్ధి కోసం ఏదైనా చేయటానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పిఓ నరసింహారావు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,చల్లగుండ్ల నరసింహారావు,కమల్ భాష, గాదే చెన్నారావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,రఫీ,గ్రాండ్ మౌలాలి లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి..

## జిల్లా సహకార అధికారి -జి.గంగాధర్





**సోమవారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి**

**ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో పాల్గొన్న జిల్లా సహకార అధికారి**

**ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలి జిల్లా సహకార అధికారి జి. గంగాధర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ ల ద్వారా ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా సహకార అధికారి జి. గంగాధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించి, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులు, ప్యాడీ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని, సదరు సమాచారం ప్రత్యేక అధికారులకు తహసీల్దార్లకు అందజేయాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర పరిసరాలను శుభ్రం చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సన్న రకాల ధాన్యం కొనుగోలు పై అదనంగా రూ. 500 ఇస్తున్న వివరాలను టామ్ టామ్ ద్వారా విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర, రైతులు తీసుకు రావాల్సిన డాక్యుమెంట్లు మొదలగు వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. సోమవారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు.సన్న రకం ధాన్యం నాణ్యత వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ధృవీకరిస్తారని అన్నారు. ఏ.ఈ.ఓ. టోకెన్ నెంబర్, ధాన్యం రకం వివరాలు, ధాన్యం పరిమాణం, నాణ్యత మొదలగు అంశాల సర్టిఫికెట్ ను పరిశీలించి కాంటా పెట్టాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హమాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వివరాలను ఆన్ లైన్ లో ఎంటర్ చేసి ట్రక్ షీట్ జనరేట్ చేయాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు అవసరం మేర పెట్టుకోవాలని అన్నారు. వర్షం వల్ల ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. సన్న వడ్లు తడిస్తే రంగు మారుతాయని, కాబట్టి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ అనుమతించిన మిల్లులకు మాత్రమే వడ్లు పంపాలని డిసిఓ అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్లు ఎండి. ఆసిఫ్ అన్వర్, టి. వెంకటేశ్వర్లు, ఎఫ్సిఐ టెక్నికల్ అసిస్టెంట్ రాంచందర్, పి.ఏ.సి.ఎస్. సెక్రటరీలు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు, మానిటరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ విద్యార్థులకు అండగా ఆశా స్వచ్ఛంద సంస్థ.





**21 మందికి1.05 లక్షల పంపిణీ చేసిన ఎంపీ,ఎమ్మెల్యే.**

**నీట్ విద్యార్థులను అభినందించిన ఎంపీ రఘురాం.ఎంఎల్ఏ మట్టా.**

సత్తుపల్లి అక్టోబర్19 ప్రజా జ్యోతి.: నీట్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి,ఉచిత ఎంబిబిఎస్ సాధించిన సత్తుపల్లి నియోజకవర్గం లోని 21 మందికి,స్థానిక క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి మండలంలో 10మందికి, కల్లూరు మండలంలో 08 మందికి, పెనుబల్లి మండలంలో 01కి, వేంసూర్ మండలం లో 02 కి మొత్తం 21 మందికి ఆశా స్వచ్ఛంద సంస్థ ద్వారా రూ..1,05,000 రూపాయల నగదును ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా వైద్య విద్యార్థులకు శనివారం క్యాంప్ కార్యాలయంలో ఒక్కొక్కరికి 5 వేల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఎంబీబీఎస్ సీట్లు సంపాదించారని,వారికి ఆర్థిక చేయూతగా ఆషాస్వచ్ఛంద సంస్థ తోడ్పాటు గా ఉండటం అభినందనీయమని, ఎంతో కష్టపడి చదివించిన తల్లిదండ్రులకు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలో ఇంతమందికి సీట్లు రావటం అదృష్టమని అన్నారు. నియోజకవర్గంలో విద్య, వైద్యం,వ్యవసాయం కోసం తామెప్పుడు ముందుంటామని ఎట్టి పరిస్థితుల్లో ఏ విషయాలలో లోటు రానీయకుండా చూస్తామన్నారు. అనంతరం నూతన వైద్య విద్యార్థులను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేందర్ గౌడ్,బీసీ వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ జ్యోతి,ఖమ్మం జిల్లా ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ నాగేందర్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొబిషన్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి,ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, తాసిల్దార్ యోగేశ్వరరావు, పోలీస్ అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ ప్రభాకర్,పట్టణ కౌన్సిలర్లు,అధికారులు ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలోప్రారంభమైన పారిశుద్ధ్య పనులు.



కారేపల్లి , అక్టోబర్ 19, ప్రజాజ్యోతి:సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలోనిగల కోట మైసమ్మ ఆలయ ఆవరణలో దసరా సందర్భంగా నిర్వహించిన జాతర ముగింపు అనంతరం పారిశుద్ధ్య పనులను దేవాదాయ శాఖ శనివారం ప్రారంభించింది. జాతర జరిగిన రోజులలో ఆలయ ఆవరణలో ఏర్పడిన చెత్త చెదారాన్ని పరిశుభ్రం చేసేందుకు ఆలయ ట్రస్ట్ చైర్మన్ పరస పట్టాభిరామారావు ఆధ్వర్యంలో దేవదాయ శాఖ పనులను చర్యలు చేపట్టింది. 21వ తేదీ వరకు జాతర జరగనుండగా జాతర ముగింపు అనంతరం పూర్తిస్థాయిలో ముమ్మరంగా పారిశుధ్యం పనులు చేపడతామని అధికారులు పేర్కొన్నారు.

## జపమాల మాత ప్రార్థనలు



సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 19:(ప్రజా జ్యోతి) మండల పరిధిలో కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీలో మౌంట్ కార్మెల్ చర్చ్ విచారణ గురువులు రెవ" ఫాదర్ గద్ద విజయ భాస్కర్ (విన్సెంట్) ఆధ్వర్యంలో జపమాల మాత 19వ రోజు జపమాల కార్యక్రమాన్ని మారోజు నాగేశ్వరరావు,వరలక్ష్మి కుటుంబ గృహంలో నిర్వహించారు.ఈ ప్రార్థనలో ఏసుక్రీస్తు ప్రభువు జన్మలో విశిష్ట పాత్ర పోషించిన మరియ తల్లి పాత్రను వివరిస్తూ ఆ తల్లి తమ కుటుంబాలలో మేలు చేయాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. ఈ ప్రార్థనలో కుటుంబ సభ్యులు మారోజు అనిల్, దార్ల మురళి, స్వప్న కుటుంబ సభ్యులతో పాటు బ్రదర్ సాంసన్, బ్రదర్ రవి సంఘస్తులు పాల్గొన్నారు.

## చిరుత కనిపించిందా... లేదా

హైదరాబాద్ : మియాపూర్ మెట్రో స్టేషన్ దగ్గర కనిపించిన చిరుత ఎక్కడ? పోలీసులు దాని ఆచూకీ కనుకున్నారా? లేదా? హైదరాబాద్లో ప్రస్తుతం వినిపిస్తున్న ప్రశ్న ఇది. నిన్న రాత్రి మియాపూర్ మెట్రో స్టేషన్ వెనుక నిర్మాణంలో బిల్డింగ్ లో పని చేస్తున్న కార్మికులు చిరుతను చూశారు. సెల్ఫోన్లలో ఫొటోలు, వీడియోలు తీశారు. పోలీసులకు కూడా సమాచారం ఇచ్చారు. పోలీసులు అటవీ శాఖ అధికారులతో కలిసి ఆ ప్రాంతానికి వెళ్లారు. కానీ.. చిరుత ఆచూకీ కనిపించలేదు. కానీ.. ఆ వీడియోలు మాత్రం క్షణాల్లోనే వైరల్ అయ్యాయి. ఈ మహానగరంలోకి చిరుత ఎక్కడ నుంచి, ఎలా వచ్చింది అనే అంశాన్ని గుర్తించే పనిలో పడ్డారు పోలీసులు.అయితే.. మెట్రో స్టేషన్ వెనక 200 ఎకరాల మేర ఖాళీ స్థలం, అడవి ఉంది. అందులో నుంచే చిరుత వచ్చి ఉంటుందని అంటున్నారు. మరోవైపు ఇది చిరుత కాదని.. అడవి పిల్లి అయ్యి ఉండొచ్చనే అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు. అయితే.. స్థానికులు మాత్రం అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఎవరికైనా చిరుత ఆనవాళ్లు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు

# పేదరికం, నిరుద్యోగ  సమస్యలు పట్టించుకోని పాలకులు

పెనుబల్లి, అక్టోబర్ 19, ప్రజా జ్యోతి: దేశంలో పేదరికం నిరుద్యోగ నిరుద్యోగం అధిక ధరలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి అన్నారు. శనివారం పెనుబల్లి సిపిఎం మండల మహాసభ గాయం తిరుపతి రావు అధ్యక్షతన లంకపల్లి పివిఆర్ ఫంక్షన్ హాల్ లో షేక్ మహమ్మద్ నగర్ లో జరిగింది. మహాసభ ప్రాంగణంలో పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు మామిళ్ళ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. కామ్రేడ్ ఏచూరి, చలమాల చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. మహాసభను ఉద్దేశించి మాట్లాడుతూ జమిలిఎన్నికల పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై అత్యాచారాలు దాడులు జరిపిన వారిని మోడీ ప్రభుత్వం సమర్థిస్తోందన్నారు. ప్రజలపై పన్నుల భారం పెరిగి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎదురులేనికున్న కేంద్ర ప్రభుత్వానికి ఇండియా కూటమి ప్రజలను చైతన్యవంతులుగా చేసి మెజార్టీని తగ్గించగలిగిందన్నారు. తెలంగాణ



ఆంధ్రాలో సైతం గత పాలకులు అధికారంలోకి వస్తామని కలలు కన్నా ప్రజల వారిని తిరస్కరించారని పేర్కొన్నారు. ప్రజా ప్రజా సంఘాల ఐక్యవేదికగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగిన్నాడే పార్టీ బలపడుతుందన్నారు. అనేక దేశాల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం శుభపరిణామని. భవిష్యత్తు కమ్యూనిస్టు లేదన్నారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ జాజిరి శ్రీనివాస్, చలమాల విఠల్రావు, మోరంపూడి పాండురంగారావు పిలుపునిచ్చారు.

## చిరుత కనిపించిందా... లేదా

**హైదరాబాద్ :** మియాపూర్ మెట్రో స్టేషన్ దగ్గర కనిపించిన చిరుత ఎక్కడ? పోలీసులు దాని ఆచూకీ కనుకున్నారా? లేదా? హైదరాబాద్‌లో ప్రస్తుతం వినిపిస్తున్న ప్రశ్న ఇది. నిన్న రాత్రి మియాపూర్ మెట్రో స్టేషన్ వెనుక నిర్మాణంలో బిల్డింగ్ లో పని చేస్తున్న కార్మికులు చిరుతను చూశారు. సెల్‌ఫోన్లలో ఫొటోలు, వీడియోలు తీశారు. పోలీసులకు కూడా సమాచారం ఇచ్చారు. పోలీసులు అటవీ శాఖ అధికారులతో కలిసి ఆ ప్రాంతానికి వెళ్లారు. కానీ.. చిరుత ఆచూకీ కనిపించలేదు. కానీ.. ఆ వీడియోలు మాత్రం క్షణాల్లోనే వైరల్ అయ్యాయి. ఈ మహానగరంలోకి చిరుత ఎక్కడ నుంచి, ఎలా వచ్చింది అనే అంశాన్ని గుర్తించే పనిలో పడ్డారు పోలీసులు.అయితే.. మెట్రో స్టేషన్ వెనక 200 ఎకరాల మేర ఖాళీ స్థలం, అడవి ఉంది. అందులో నుంచే చిరుత వచ్చి ఉంటుందని అంటున్నారు. మరోవైపు ఇది చిరుత కాదని.. అడవి పిల్లి అయ్యి ఉండొచ్చనే అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు. అయితే.. స్థానికులు మాత్రం అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఎవరికైనా చిరుత ఆనవాళ్లు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పులి జాడ గుర్తించాలని నిర్ణయించారు. స్థానికులు మాత్రం క్షణక్షణం భయాందోళనలో ఉన్నారు. చిరుత ఎక్కడి నుంచి వచ్చిందనే దాని కంటే ఎక్కడి వెళ్లిందనేది అనేది వింతగా మారింది.

## గీత కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.

-మొదటిపేజీ తరువాయి

పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల అయ్యిండి కార్పొరేట్ హాస్పిటల్ వైద్యం చేపించుకున్న వారికి అండగా, కాంగ్రెస్ ప్రభుత్వం వుందని,ప్రతి ఒక్కరి కి లబ్ధి పొందేలా సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకు అంద అంద చేస్తున్నారని ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ప్రతి నిరుపేద అభివృద్ధి చెందే దిశగా మంత్రులు పనిచేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే నిరుపేదల ప్రభుత్వము అని,అదే విధంగా ఏ ప్రభుత్వం చేయని విధంగా గీత కార్మికులకు, గతంలో ఎంతమంది కల్లు గీసేందుకు వెళ్లి మృత్యువాత పడ్డారని వారి కోసం రక్షణ కవచాలను, చెప్పుల సపోర్టుతో తాడిచెట్లు ఎక్కే విధంగా 100 మందికి 100 రక్షణ కవచాలని అందించారని, ఎక్సైజ్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వారు ధన్యవాదాలు తెలిపారు. తాటి చెట్టు ఎక్కే క్రమంలో ఎంతోమంది మృతి చెందటం తో అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని గమనించి ఈ నిర్ణయాన్ని వారి శ్రేయస్సుకోసం తీసుకున్నామన్నారు. కుల మత బేధాలు లేకుండా అన్ని వర్గాలకు సంక్షేమ అందాల కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో రాజేందర్ గౌడ్, బిసి వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ జ్యోతి , ఖమ్మం జిల్లా ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ ఆఫీసర్ నాగేంద్ర రెడ్డి , అసిస్టెంట్ ప్రోహిబిషన్ %డ% జ్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి , ఎంపీడీఓ చిన్న నాగేశ్వరరావు, తాసిల్దార్ యోగేశ్వరరావు,ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులు ,సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు,కల్లూరు భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, చల్లగుండ్ల నరసరావు,గాదె చెన్నారావు, కమల్ భాష, మట్టా చెన్నారావు, రఫీ, గ్రాండ్ మౌలాలి, యూనిస్, మణి,గణేష్ , కొప్పుల నరేందర్ రెడ్డి గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, భీమిరెడ్డి సుబ్బారెడ్డి,పట్టణ కౌన్సిలర్స్, 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**హుస్నాబాద్ :** మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు హుస్నాబాద్ ఏసిపి వి. సతీష్..ఎస్ఐ మహేష్ మరియు షీటీమ్ బృందం.. మహిళల సైబర్ నేరాల గురించి, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో దయల్ 100 కు కాల్ చేయాలి. విద్యార్థి దశ చాలా కీలకం ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకున్న వారు ఉన్నతంగా ఎదుగుతారు. ప్రేమ, పెళ్లి అంటూ ఆకర్షణకు లోనై జీవితాలను నాశనం చేసుకోవద్దు. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు. ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి. తల్లిదండ్రులను విద్యను నేర్పిన గురువులను జీవితంలో ఎప్పుడూ మర్చిపోవద్దు.

సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి**

గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలి. నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అన్నారు.. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషన ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరి



యు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, దయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తు న్న సేవల గురించి. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. జులై 1 నుండి అమలైన నూతన చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే దయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందిం చాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ విశ్వనాథం, మరియు అధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్.మరియు తదితరులు పాల్గొన్నారు.